# కథకాని కథ

**—యెక్కలదేవి**

నిర్మలంగా ఉన్న నింగిలోని నక్షత్రాలవైపు చూస్తూ నిలబడ్డాడు ప్రసాద్. జాబిలి మబ్బుల మధ్య దాగుతూ దోబూచులాడుతున్నాడు. చల్లని పిల్లవాయువు స్పర్శిస్తుంటే మనసునుండి ఆలోచనలు కట్టలు త్రెంచుకొని కదలిపోసాగాయి. అల్లంత దూరంనుండి సన్నగా సినీ సంగీతం వినబడుతుంటే తన మూగ విపంచిని మీటి నట్లయింది. పాటవైపే చెవులు యొగ్గి నిశ్చేష్టుడై నిలబడ్డ ప్రసాద్ వెనుకనుండి రాజారావ్ వెన్నుతట్టే వరకు ఈ లోకానికి రాలేదు.

"ఓహో, రాజారావా—"అన్నాడుప్రసాద్

"అవును. మరి ; నీవేదో ఆలోచిస్తూ నిలబడ్డా వేమిట్రా ?' అన్నాడు రాజారావ్."

"ఏమీ లేదు" అని జవాబిచ్చాడు ప్రసాద్

ప్రసాద్ తన గదిలో ప్రవేశించాడు. ప్రసాద్ వెంబడి రాజారావ్ కూడా అనుసరించాడు. రాజారావ్ ప్రసాద్‌కు ఆత్మీయుడు, గదిలో టేబిల్ పై కాగితాలు చిందరవందరగా ఉన్నాయి. ఆ ప్రక్కనే కలం నిరీక్షగా చూస్తున్నట్టు పడివుంది.

"ఓరే ప్రసాద్ ! ఏమిట్రా కాగితాలు నీవూనూ....ఏమైనా కథానికలు వ్రాస్తున్నావా రేడియోకి ?" అన్నాడు రాజారావు.

"కథానికలు లేవు. వెలకాయలులేవు" అన్నాడు ప్రసాద్.

"అన్నట్టు ఒరే ప్రసాద్ ! నీవు వ్రాసిన "మా శ్రీమతి భరతనాట్యం" వార పత్రికలో పడింది. మొత్తానికి మీ శ్రీమతి భలే గడుగ్గాయిలానే ఉంది. కాఫీకోసం ఆవిడగారి సుప్రభాతంచమత్కారంగావర్ణించావురేరా!' అంటూ అభినందించాడు రాజారావు.

ఆ మాటలకు తనలో తానే వ్యంగ్యంగా నవ్వుకున్నాడు ప్రసాద్.

"ఏమిట్రా మాటయినా మాట్లాడవు ? నాలాటి వాడయితే పత్రికలో పడిందంటే ఎగిరి గంతులేసేవాడు. మరి నీవూ ! అలా బెంబేలుగా ఉండి పోయావు. నీతో ఎంత చనువుగా మాట్లాడినా ఏదో పోగొట్టుకున్న వాడిలా ఫీలవుతుంటావు. విశేషం కూడా చెప్పవు. మా శ్యామల చూశావా! అది మొన్న నీ కథానికేదో రేడియోలో ప్రసారమయిందట. ప్రసాద్ అంటే ఆ ప్రసాద్ మాస్టరే కదా అన్నయ్యా... ?' అని ప్రశ్నించిందిరా మా చెల్లాయి. తర్వాత కనుక్కుంటాను అని చెప్పానురా" అన్నాడు రాజారావ్.

మౌనంగా ఉన్న ప్రసాద్‌వైపు చూస్తూ 'ఒరే ప్రసాద్ ! ఎంతకాలం యిలా ఒంటరిగా ఉంటూ, హోటల్ నుండి క్యారేజి తెప్పించుకుంటావు. మా చెల్లాయిని రప్పించుకోకూడదూ' అన్నాడు రాజారావ్.

'నాకు అంతటి అదృష్టమా ?' అన్నాడు ప్రసాద్.

"నమ్మ బుకాయిస్తున్నావా?" అన్నాడు రాజారావ్.

"లేదురా రాజూ ! నేను అందని అదృష్టాన్ని అందుకొని పోగొట్టుకున్నవాడిని. నా జీవితమే అలాంటిది. అయినా ఆ గొడవంతా యిపుడెందుకులే" అన్నాడు ప్రసాద్,

"చూడు ప్రసాద్, నీ మేలుకోరే మిత్రులలో నేను ఒకడిని. నీవు వ్రాసే కథానికలు, గేయాలు వాస్తవిక జీవితానికి సమంగా తూగినట్టే ఉంటుంది. నీవు వ్రాసిన "మా శ్రీమతి భరతనాట్యం" కూడా అలానే ఉంది. స్వయంగా అనుభవిస్తున్నట్టు."

".... .... ...."

"ఒక్కమాట! మళ్ళీ పెళ్ళిచేసుకుంటే?" అంటూ జవాబుకై నిరీక్షిస్తూ ప్రశ్నించాడు రాజారావ్.

"నాకు పెళ్ళెందుకురా. వద్దు వద్దుబాబు" అన్నాడు ప్రసాద్. "ఒరే ప్రసాద్! "ఇంటికి దీపం యిల్లాలె" అన్నారు మన పెద్దలు శ్రీమతి ఉంటే గృహం కళకళలాడుతుంది. వెన్నెల మయంగా సాగిపోతుంది జీవితం. ఈహోటల్ భోజనంతో ఆరోగ్యం పాడవుతుంది. నీ వెన్ని చెప్పినా సరే 'భార్య లేని జీవితం చంద్రుడు లేని వెన్నెల' అంటూ చిలిపిగా నిర్వచించాడు రావ్.

"రాజూ ! 'జీవితమంటే సుఖదుఃఖాల ప్రమేయంతో సాగిపోయే ప్రవాహంలో కొందరి జీవితాలు వెన్నెల మయంగా సాగిపోతవి. మరికొందరివి అంధకారంలో ఆహుతి అయిపోతవి. అంతే వారి జీవితాలు" అంటూ నిర్లిప్తంగా నవ్వాడు ప్రసాద్.

"నీవు రచయితవోయ్. ఉపోద్ఘాతాలు చెప్పగలవు ఉపన్యాసాలు కూడా యివ్వగలవ్" అన్నాడు రాజు.

"నీకు అనుభవంలేదు రాజూ ! జీవితమంటే ఏమిటో అనుకుంటున్నావ్. రచయిత కదిలించే కలంలా, ఆడించే బొమ్మలాకాదు జీవితం" అన్నాడు ప్రసాద్.

"జీవితమంటే అంత అనుభవం నాకు లేదుకాని అసలు నీ జీవితానుభవం ఏమిటో చెప్పు ?" అన్నాడు రాజూ.

"రాజూ ! నీవు అలా అడుగుతూ ఉంటే నాలో రేగే వేదనని చెప్పుకోవా లనిపిస్తుంది నా దొక విచిత్రమైన మనస్తత్వం. సరే విను. అయితే రాజూ ! ఇప్పటికి యిది ఐదు సంవత్సరాల మాట. ప్రతి వ్యక్తి తన భావి

---

## బుల్లి బుల్లి యిసిత్రాలు

మొగ్గు బుట్టనాటి
తల వున్నోడె నా పెనిమిటి
అందంట
వో పేసనుబుల్లి
రేపొద్దుట
కల్లులేనోడె నా మొగుడు
అనే
పేసను బుల్లెమ్మలూ
పుట్టుకొచ్చేత్తారేమో !

* * *

నెక్కల్ని గోరోజనాన్ని
కలిపి బగమంతుడు
మడ్సిని సేసీసుంటాడు
అందుకే మడ్సి
నెక్కనాటి పద్దవోతుల్లో
యిమిడి సావడంనేదు
యీ మినను నవవోతుల్లో
సింతాకంత గోరొజనం
వుప్పునా సిదిమిరాలిత్తే
బతుకు దద్దోజనం నా
మాసెడ్డరుసగా వుంటదెహె !

— రంధి సోమరాజు

జీవితాన్ని గూర్చి ఎన్నోకలలు కంటాడు. అది సహజం కూడాను. అప్పుడు నేను సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నాను. ఆ రోజుల్లోనే నాతోటి సహోపాధ్యాయిని అయిన రాధికతో పరిచయమయింది. ఆ పరిచయం ప్రణయంగా మారి, ప్రణయం పరిణయంగా మారింది. ఆ వివాహం గూర్చి మా తల్లిదండ్రులకు, మా బంధువులకుకూడా ఇష్టం కాలేదు. నా మీదుండే అభిమానం కొద్దీ శుభమని వివాహం జరిపించారు.

మా రాధిక చాల సరదా మనిషి. నన్నెప్పుడూ సదవగాహనతో నవ్వుతూ నవ్విస్తూ గలాట చేస్తుండేది. స్కూల్ నుండి రాగానే సాయంత్రం ఊరిబయట యిసుకతిన్నెలపై కూర్చుండి, ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ పరవశించేవాళ్ళం. చీకటి పడిందని శకుంతలాలు కిలకిల మని గూడు చేరుకుంటుంటే కాని మాకు మా గూడు విషయం గుర్తుకొచ్చేది కాదు. నేను వ్రాసే కథలకి మా శ్రీమతి సలహాలు సూచనలు స్వీకరించేవాడ్ని. బి. ఎ. చదువాలంటూ ప్రోత్సహించింది. ఆ ప్రోత్సాహంతోనే కాబోలు శ్రమించి బి. ఎ. లో ద్వితీయ శ్రేణిలో పాసయ్యాను. నేను పాసయినపుడు నా కన్న ఎక్కువగా రాధిక ఆనందించింది. పసిపాపలా ఎగిరి గంతు లేసింది.

"ఏమండోయ్ శ్రీవారూ! నాకు బహుమతి ఏమిస్తారో....?"

"మరి శ్రీమతికి ఏంకావాలో....?"

"మీకే తెలుసుండాలి."

"మిఠాయి తినిపించాలా....?"

"వట్టి మిఠాయిలే ...!"

"శ్రీమతికి ఏం కావాలో మరి?"

ఊ ...అర్థం చేసుకోవాలి."

"ఉగాది పండక్కి మంచి వైట్ సారి, గులాబిరంగు బ్లౌజ్"

"ఓహో! శ్రీవారు మంచి మూడ్‌లో ఉన్నారు. కెమెరా ఉంటే ఫోటో తీసేదాన్ని."

"ఏముంది రాధికా! నీ సహకారంతోనే బరువైన మా కుటుంబ భారాన్ని నెట్టుతున్నాను" అన్నాను నేను.

"అరే! మీరంత వింతగా మాట్లాడుతారేం? మనం మన సంసారాన్ని నడిపెట్టుకోవాలి. అందులో నా ప్రత్యేకత ఏముందండీ" అంది రాధిక.


అప్పటికి మా సంభాషణ చాలించాము ఉగాది పండక్కి తెలుపు చీర, గులాబిరంగు బ్లౌజ్ అందించిన ఆ చిరుకానుకతో నా రాధిక నిజంగా దివినుండి భువికి దిగివచ్చిన దేవతలా సాక్షాత్కరించింది. అనంతరం నా పాదాలకు ప్రణమిల్లింది. "నిండుగా నూరేళ్ళు సుమంగళిగా జీవించు" అని దీవించాను. ఆనాటి అనుభూతి జీవితంలో మరచిపోలేను.

అలా మాసంసారం రెండుసంవత్సరాలు సుఖంగా సాగింది. మా అనురాగాన్ని ఆత్మీయతని చూచి పొరుగువారు మమ్మల్ని ఆదర్శంగా చూసేవారు అప్పటికే నాకు ప్రమోషన్ లభించింది. మా నాన్నగారు పూర్వాచారపు మనిషి. కోడలుపిల్ల ఉద్యోగం చేయడం బాగుండదని సలహా యివ్వడంతో రాధికను రాజీనామా చేయించాను. మా కుటుంబ ఆర్థిక పరిస్థితులు పూర్తిగా అస్తవ్యస్త మయ్యాయి.

నా ఆరోగ్యం క్రమేమి సన్నగిల్లింది. దానితో మా రాధిక కూడా బలహీనంగా తయారయింది. ఒక రోజు మా రాధికతో ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్ళాం డాక్టర్ గారు అది చూసి క్యాన్సర్ అని విప్పి చెప్పాడు. ఆ మాటలు వింటున్న రాధిక నమ్మలేక గుండెను బాదుకుంది. తెప్పగా కూలిపోయింది. గంట పిదపగాని స్పృహరాలేదు. డాక్టరు సలహానుబట్టి సెలవు పొడగించి ఆరు మాసాల వరకు మెడిసిన్ వాడుతూ విశ్రాంతి తీసుకున్నాను. వ్యాధి లక్షణమేమిటో కాని నా శరీరం ఎముకలగూడులా తయారయింది. విధి నిర్వహణలో రాధిక నాకేం లోటు జరుపలేదు. వ్యాధి మాత్రం తగ్గే సూచన కనిపించలేదు.

రాజూ, ఆ ఫోటో చూడు. వారు మా అన్నయ్య రక్తం పంచుకున్నవారు కాకపోయినా అంతకన్నా మిన్న. మా బావగారి ప్రాణ స్నేహితుడు. ఆక్లిష్ట పరిస్థితుల్లో అన్ని విధాల సహాయ సానుభూతుల అందించి నన్ను మనిషిగా మార్చడానికి కృషిచేశారు. అప్పుడే ట్రాన్స్‌ఫర్ అవడం మా రాధికను వారి అన్నయ్య తీసికెళ్ళడ అయిపోయినవి. నన్ను మా నాన్నగారు హైదరాబాద్ క్యాన్సర్ ఆసుపత్రిలో చేర్పించారు. ఒక సంవత్సరము పిదప నేను ఆరోగ్యవంతుణ్ణయ్యాను. కాని ఏమి లాభం. క్యాన్సర్ వచ్చినవారు కాటికి పోయినవారు ఒకటేనని మా రాధికకు బలవంతంగా వివాహంచేశారు వారి తల్లిదండ్రులు. నేను ఆరోగ్యవంతుడనయ్యాననే వార్తవిని, తనవాడు జరిపిన అన్యాయానికి భరించలేక ఆత్మాహుతి చేసుకుంది. అదివిన్న నాకు కళ్ళు అశ్రుపూరితమయ్యాయి బ్రతుకే బాధగా తయారయింది. ఇదంతా నా జీవిత కథ రాజూ!" అన్నాడు ప్రసాద్.

అంతా వింటున్న రాజు "కథ కాని కథ"లా ఉంది నీ కథ అంటూ నిట్టూర్చాడు.



# వైద్య సలహాలు

— డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి.

ప్ర : కె. సురేష్, చింతలపూడి : సైకిల్ యాక్సిడెంట్ వల్ల కాలికి దెబ్బ. 14 కుట్లు పలన కాలిమీద పెద్దమచ్చ. ఆ మచ్చ పోటానికి మందు.......

జ : మందులేమి పనిచేయవు. "ప్లాస్టిక్ సర్జరి" చేయించాలి. పెద్ద ఆస్పత్రి కెళ్ళి, శస్త్రచికిత్సానిపుణితో సంప్రదించండి.

ప్ర : వి. ఏసుదాసు, రాజమండ్రి : పాప వయస్సు 8 సం॥ 6 మాసాలు క్రితం ఫైలేరియా జ్వరం. హెట్రోజాన్ మాత్రలు వాడాం. కాలువాపు తగ్గి, పాదంలో మాత్రం కొంచెంలావువున్నది............

జ : సాధారణంగా పాదం వాపు కూడ తగ్గాలి. రక్తం ఇంకొకసారి పరీక్ష చేయించండి. ఫైలేరియా లార్వా రక్తంలో ఉంటే, ఇంకొకసారి మందులు వాడండి.

ప్ర : యస్. నాగేశ్వరరావు, నందమూరు : 3 సం॥ ముందు సిఫిలిస్ వచ్చింది, తరువాత గనేరియాను కూడ మందులు వాడితే, తాత్కాలికంగా తగ్గుతూంది. పెండ్లయింది, ఇద్దరిలో ఈ వ్యాధి కనబడుతూంది.

జ : 'సిఫిలిస్' అని అనుమానికి, వి. డి. ఆర్. యల్. టెస్టు చేయించాలి.

గుంటూరు జనరల్ అస్పత్రిలో 'వి. డి. స్పెషలిస్ట్'ను సంప్రదించిన. ఈ టెస్టుచేసి. మందులు వాడుతారు.

గనేరియా ఉన్నావారు నయం చేయగలరు. 'ఆంటి' బయాటిక్స్ రోజులివి. ఏం భయపడకండి. అయితే త్వరపడండి.

ప్ర : సి హెచ్. కుమారస్వామి, సి హెచ్. రాధాదెవి : అతిమూత్రమువచ్చుట ఏవ్యాధికి సంబంధించింది? దానికి నివారణ

జ : 'అతి మూత్రం' అనేక జబ్బులకు చిహ్నం మాత్రమే. అది జబ్బు కాదు. ఉదాహరణకు మధుమేహంలో ఇది కనబడుతుంది. కొబట్టి నివారణ చిహ్నానికిలేదు. రోగాన్ని నివారణచేసుకోగలిగితే, చిహ్నాన్ని కూడానివారణ చేసుకోవచ్చు.

[ సశేషం ]